అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 11 జూలై 2025 పేజీలు : 04

- సీఎం, మంత్రి లోకేష్ పాల్గొన్న మెగా పేరెంట్స్ టీచర్స్ ప్రోగ్రాం గ్రాండ్ సక్సెస్
- పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఆర్థిక చేయూతనివ్వాలని సీఎంను కోరిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తిలో ఫలించిన పల్లె ప్రయత్నాలు

పేరెంట్ మీట్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రితో ఎమ్మెల్యేలు

అనంతపురం, జూలై 10, ప్రభాతవార్త బ్యూరో

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలో గురువారం సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పాల్గొన్న మెగా టీచర్స్ పేరెంట్స్ ప్రోగ్రాం సక్సెస్ అయింది. రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గం కొత్త చెరువులో జరిగిన మెగా టీచర్స్, పేరెంట్స్, విద్యార్థుల సమ్మేళనం మొదటినుంచి చివరి వరకు ఆకట్టుకుంది. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ , తదితరులు ఈ కార్యక్రమం విజయ వంతం కావడం పట్ల ఆనందానికి గురయ్యారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్స్ తో ఈ కార్యక్రమంలో సీఎం, మంత్రి నారా లోకేష్ లు చురుగ్గా పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా చక్కగా స్పందించారు.. ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి , జిల్లా కలెక్టర్ చేతన్, ఇతర అధికారులు గత వారం రోజులుగా శ్రమించారు. ముఖ్యంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి గట్టి ప్రయత్నాలు ఫలించాయి. పుట్టపర్తి నియోజకవర్గంలో సీఎం కార్యక్రమం విజయవంతం పట్ల ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు లో రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా పిటిఎం 2 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని పుట్టపర్తి సత్యసాయి ఎయిర్ పోర్ట్ లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కలిసి విన్నవించారు. ఈ నవంబర్ 23న జరిగే సత్య సాయిబాబా

మిగతా 2లో...

చంద్రబాబు రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర వైపు పరుగులు పెట్టిస్తున్నారు

రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించే విజన్ కలిగిన నేత చంద్రబాబు

- మంత్రి లోకేష్ విద్యారంగంలో అనేక విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారు : పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



మేగా పిటిఏం 2.0 సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

కొత్తచెరువు, జులై 10 ప్రభాతవార్త

మన ప్రియతమ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఈ ప్రాంతానికి రావడం వల్ల నియోజక వర్గ రూపురేఖలు మారనున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర వైపు పరుగులు పెట్టిస్తున్న విజన్ కలిగిన గొప్ప నేత చంద్రబాబు నాయుడుని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు . పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం రాష్ట్ర విద్యాశాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం (మెగా పీటీఎం 2.0) నిర్వ హించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ముఖ్యఅతిథిగా విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కొన శశిధర్ హాజరయ్యారు. ఈ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ,. జీవితంలో తల్లికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఎన్నో త్యాగాలు చేసి నవమాసాలు మోసి బిడ్డకు జన్మనిచ్చి ఊపిరి ఇచ్చేదే తల్లి. బిడ్డను కంటికి రెప్పలా కాపాడేది తండ్రి. శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ కష్టపడే వ్యక్తి గురువు అని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకతను తెలియజేశారు. అదేవిధంగా ఒక రాష్ట్ర భవిష్యత్తు కోసం పరితపించే వ్యక్తి ఒక మంచి నాయకుడు అని అలాంటి గొప్ప నాయకుడుఅని కొనియాడారు అందుకు ప్రత్యేక ఉదాహరణ హైదరాబాద్ హైటెక్ సిటీ నిర్మాణమే కాకుండా హైదరాబాదును ఐటీ కారిడార్ గా పరిచయం చేసి ప్రపంచ దేశాల దృష్టి నీ తెలుగు ప్రజల గొప్ప నైపుణ్యతను చాటిచెప్పిన వ్యక్తి చంద్రబాబు నాయుడే అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత ఎన్నో ఆర్థిక ఇబ్బందులను తట్టుకొని అడుగేస్తున్న రాష్ట్రానికి గత వైసిపి ప్రభుత్వ పెద్దల అనాలోచిత విధానాల వల్ల ఏపీకి రాజధాని లేకుండా మూడు ముక్కలు చేసి మన బిడ్డలకు భవిష్యత్తు లేకుండా చేసిందని పేర్కొన్నారు. మన పిల్లల భవిష్యత్తు

మిగతా 2లో...

ఓం శ్రీ గురుభ్యోన్నమః

- సద్గురువులను దర్శించుకున్న భక్తులు
- కిటకిటలాడిన బాబా మందిరాలు

గురు పౌర్ణమి సందర్భంగా బాబా ఆలయాల్లో దర్శనార్థం విచ్చేసిన ప్రజా ప్రతినిధులు, భక్తులు

అనంతపురం కల్చరల్, జూలై 10 ప్రభాతవార్త

గురు పౌర్ణమి పురస్కరించుకొని నగరములోని పలు బాబా మందిరాలు, సద్గురు ఆశ్రమాలు ఆలయాలలో సద్గురువులను దర్శించుకుని భక్తులు పునీతులయ్యారు గురు పౌర్ణమి గురువారం రావడంతో భక్తులు మరింత అధిక సంఖ్యలో బాబాను దర్శించుకున్నారు. మూడవ రోడ్డు లోని శ్రీ సాయిబాబా మందిరము నందు బుధవారం సాయంత్రం నుండి అఖండ సాయి నామ భజన గురువారం సాయంత్రం ముగించారు. ఉదయం కాగడ హారతి అనంతరం బాబా మూలవిరాట్ కు విశేష అభిషేకాలు, సాయి సత్య వ్రతాలు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం సామూహికంగా నిర్వహించారు. బాబాను దర్శించుకోవడానికి భక్తులు బారులు తిరారు. మధ్యాహ్నం హారతి అనంతరం అన్నదాన లో అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు. శారద నగర్ లోని శ్రీ శృంగేరి శంకరమఠంలో గురు పౌర్ణమి సందర్భంగా గురువారం ఉదయం శ్రీ

సద్గురు ఆదిశంకరాచార్యులకు విశేష పూజలు, పంచామృత అభిషేకాలను నిర్వహించారు. ఉదయం 8 గంటలకు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, భక్తి శ్రద్ధలతో చేశారు. గురు పరంపర చిత్రపటాల కు పూజలు ఆలయ అర్చకులు మోహన్ రావు, రామకృష్ణ నిర్వహించారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సత్య ప్రసాద్ తో పాటు భక్తులు పాల్గొన్నారు శారద నగర్ లోని శ్రీ శివ బాలయోగి మహరాజ్ ఆశ్రమం లోని శ్రీ శ్రీ శివ బాలయోగి మహారాజ్ వారికి పంచామృత అభిషేకం భక్తి శ్రద్ధలతో చేశారు. ఉదయము10.00 గంటలకు భజన, కీర్తనలను ఆలపించారు. ఉదయము11.30 గంటలకు ధ్యాన దీక్ష 12.00 గంటలకు మహా మంగళహారతీ, తదుపరి ప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో అరవింద్, దేవరాజు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. హెచ్ఎల్సి కాలనీలోని శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో సాయంత్రం 4.30 గంటలకు ఉమారాణి నాగరాజురావు ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం హైందవ సాంప్రదాయములో మాంగల్య ధారణ నిర్వహించారు. 7 గంటలకి పౌర్ణమి దీపోత్సవం కుంకుమార్చను మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో విజయ్ కుమార్, మహిళా సభ్యులు పాల్గొన్నారు. రామచంద్ర నగర్ లోని షిరిడి బాబా మందిరంలో స్వామివారికి విశేష అలంకరణ అభిషేకాలను నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ చేశారు. వేమన టెలిఫోన్ వద్ద ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరములో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే వెంకట ప్రసాద్ జాయింట్ కలెక్టర్ డిఎస్పి అనంతపురం సబ్ జడ్జి బాబాను దర్శించుకున్నారు.

నకిలీ బంగారు ఆభరణాలు తయారీ ముఠా గుట్టు రట్టు..!!

- 30 టచ్ నకిలీ బంగారు ఆభరణాలు తయారు చేస్తున్న ముఠా - బ్యాంకు సిబ్బందిని, ప్రజలను బురిడీ కొట్టిస్తూ సొమ్ము చేసుకుంటున్న వైనం

- ప్రత్యేక నిఘా ఉంచి 9 మందిని అరెస్టు చేసిన కసాపురం పోలీసులు - మీడియాకు వివరాలు వెల్లడించిన ట్రైనీ డిఎస్పి అప్రఫ్ అలీ

మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న ట్రైనీ డిఎస్పి అప్రఫ్ అలీ

గుంతకల్లు, జూలై 10 ప్రభాతవార్త

నకిలీ బంగారు ఆభరణాలు తయారు చేస్తున్న ముఠా గుట్టు రట్టయింది. వివిధ ప్రాంతాలకు చెందిన 9 మంది ముఠా గత కొన్ని నెలలుగా 30 టచ్ బంగారు ఆభరణాలను తయారు చేస్తూ, ప్రజలను, బ్యాంకు సిబ్బందిని బురిడీ కొట్టిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వారిపై ప్రత్యేక నిఘా వుంచిన కసాపురం పోలీసులు గురువారం ఉదయం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కసాపురం పోలీస్‌స్టేషన్ ఆవరణంలో రూరల్ సిఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ టిపి వెంకట స్వామిలతో కలిసి ట్రైనీ డిఎస్పి అప్రఫ్ అలీ మీడియాకు వివరాలు వెల్లడించారు. పట్టణంలోని రాజేంద్రనగర్‌కు చెందిన తిమ్మయ్య గారి భార్గవ్‌కుమార్, తెల్ల శివానంద, తిలక్‌నగర్‌కు చెందిన చాగంటి క్రాంతికుమార్, పకీరప్ప కాలనీకి చెందిన కమ్మర వేణుగోపాల్ ఆచారి, ప్రశాంతినగర్‌కు చెందిన మహమ్మద్ జావేద్‌షేక్, కర్నూల్ పట్టణంలోని షరీఫ్‌నగర్‌కు చెందిన ఎరికల శ్రీనివాసులు, మేకల్ శ్రీనివాసులు, ఆరోరానగర్ బి.క్యాంపులో వుంటున్న పులిపాటి నరేంద్ర, కృష్ణానగర్‌కు చెందిన మల్లెమాల నరేష్‌లు ముఠాగా ఏర్పడి 70 శాతం సిల్వర్‌కు 30 శాతం బంగారు కలిపి ఆభరణాలను తయారు చేసేవారని తెలిపారు. ఒరిజినల్‌ను పోలిన నకిలీ బంగారు గాజులు, బంగారు ఉంగరాలు, వెండి ఉంగరాలు, వెండి కడియాలు, కాళ్ల పట్టీలు తయారు చేసేవారన్నారు. ప్రధానంగా బంగారు ఆభరణాలను గుర్తుపట్టకుండా లేజర్ మిషన్‌తో ఆల్ మార్క్ ముద్రించేవారని పేర్కొన్నారు. వాటిని ఆయా బ్యాంకుల్లో కుదవ పెట్టి సొమ్ము చేసుకునే వారన్నారు. అయితే గుంతకల్లు కరూర్ వైశ్యా బ్యాంకులో ఆభరణాలను కుదువ పెట్టడానికి ప్రయత్నించగా, గమనించిన బ్యాంకు సిబ్బంది కసాపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ముఠాపై ప్రత్యేక నిఘా వుంచి గురువారం ఉదయం కసాపురం రోడ్డు, బజార్ బ్రాంచ్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 30 టచ్ నాలుగు బంగారు గాజులు, గోల్డ్ షీటెడ్ 13 నకిలీ బంగారు ఉంగరాలు, 5 వెండి ఉంగరాలు, కాపర్ వైరు, వెండి కడియం, నాలుగు వెండి కాళ్ల పట్టీలు, రెండు పట్టకారులు, కత్తెర, ఆకు రాయి, వేయింగ్ మిషన్, ఆల్ మార్క్ వేయడానికి వినియోగించే లేజర్ మిషన్, లక్ష రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి వారి పట్ల బ్యాంకు సిబ్బందితో పాటు, ప్రజలు అప్రమత్తంగా వుండాలని సూచించారు. కేసులో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుళ్లు జాఫర్, కిషోర్‌కుమార్, ఓబులేష్, మహబూబ్‌బాషా, అశోక్, నజీర్‌లను డిఎస్పి అభినందించారు.

హెచ్ఎల్ సి, ఎల్.ఎల్.సి కాలువలకు నీరు విడుదల

బళ్లారి, జూలై 10 (ప్రభాతవార్త):

తుంగభద్ర జలాశయం హెచ్.ఎల్.సి, ఎల్ఎల్ సి కాలువలకు గురువారం నాడు నీరు విడుదల చేశారు. తుంగభద్ర బోర్డు కార్యదర్శి ఓ ఆర్ కే రెడ్డి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ నాయక్ తదితర ఇంజనీర్లు తుంగభద్ర రైతు సంఘం అధ్యక్షుడు ధరూరు పురుషోత్తం గౌడ సంఘం పదాధికారులు నేడు ఉదయం 9.05 గంటలకు హెచ్.ఎల్.సి, ఎల్ ఎల్ సి కాలువలకు పూజ చేసి గేట్లు తెరచి నీటిని వదిలారు. ఎగువన కురిసిన వర్షాలకు తుంగభద్ర జలాశయం సకాలంలో నిండడంతో అధికంగా వచ్చిన నీటిని డ్యామ్ గేట్లు తెరిచి నదికి నదికి వదిలిన విషయం విది తమే. తుంగభద్ర ఆయకట్టు భూములకు తక్షణమే నీరు విడుదల చేయాలని కొన్ని రోజులుగా రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇటీవలే బెంగళూరులో తుంగభద్ర ఐసీసీ సమావేశం జరుగగా బళ్ళారి, కొప్పల్, విజయనగర, రాయచూరు జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు పాల్గొని తుంగభద్ర జలాల వినియోగంపై చర్చించారు. ఈ నేపథ్యంలో గురువారం నాడు హెచ్.ఎల్.సి, ఎల్ ఎల్ సి కాలువలకు నీరు విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఖరీఫ్ పంటకు అనుకూలంగా 10 రోజులు ముందుగానే కాలువలకు నీటిని వదలడంతో వ్యవసాయ కార్యకల పాలు రైతు సోదరులు ముమ్మరం చేశారు.

ఉపాధ్యాయుడిగా మారి

విద్యార్థులకు పాఠాలు చెప్పిన ముఖ్యమంత్రి

విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- తల్లి పేరిట ఒక మొక్క నాటేలా విద్యార్థులకు మొక్కలు, గ్రీన్ పాస్ పోర్టుల పంపిణీ..
- విద్యార్థులతో కలిసి మద్యాహ్న భోజనం చేసిన ముఖ్యమంత్రి, మంత్రి లోకేష్

విద్యార్థులతో కలిసి పాఠాలను ఆలకిస్తున్న మంత్రి నారా లోకేష్

పుట్టపర్తి, జూలై 10, ప్రభాతవార్త

విద్యార్థులు మెగా పేరెంట్ టీచర్స్ మీట్ (విద్యార్థుల తల్లితండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం)2.0 లో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యార్థులకు కొద్దిసేపు ఉపాధ్యాయులుగా మారి అంశాలు బోధించారు. కదా ముఖ్యమంత్రి ఉపాధ్యాయులుగా బోధిస్తుండగా విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యార్థులతో కలిసి కూర్చొని పాఠాలు విన్నారు. తొలుత కొత్తచెరువు జెడ్పీ పాఠశాలలో ఆవరణలో విద్యార్థులు చిత్రించిన తల్లికి వందనం పోస్టర్లు, కళారూపాలను సీఎం తిలకించారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లోగో తో రూపొందించిన పోటో ఫ్రేమ్ లో సీఎం మంత్రి లోకేష్ , ఎస్సీ సీ కేడెట్ లతో కలిసి ఫోటో దిగారు అనంతరం విద్యార్థులు, వారి తల్లితండ్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ముచ్చటించారు. విద్యార్థుల తల్లితం డ్రులకు, విద్యార్థికి ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చిన సీఎం, మార్కులు పెంచుకుని ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. విద్యార్థులు హాజరు, మార్కుల వివరా లను స్వయంగా తల్లితండ్రులకు వివరించి కౌన్సిలింగ్ చేశారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల వివరాలను తెలియచేసేలా సమాచారం పంపుతున్నామని విద్యాశాఖ మంత్రి లోకేష్ సీఎంకు వివరించారు. పాఠశాలలోని 8 తరగతి గదిలోకి వెళ్లిన సీఎం కాసేపు ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠం చెప్పారు. సోషల్ సైన్స్ లోని వనరులు అనే పాఠాన్ని విద్యార్థులకు బోధించారు. మరోవైపు విద్యార్థులతో కలిసి బెంచిపై కూర్చున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ .. ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన సోషల్ సైన్స్ పాఠాన్ని శ్రద్ధగా విన్నారు. సహజ వనరులు, పునరుద్పాదక, పునరుత్పాదకం కాని వనరుల గురించి సీఎం విద్యార్థులకు వివరించి చెప్పారు. ఉద్యోగాలకు మాత్రమే పరిమితం కాకుండా రాజకీయాల్లోకి రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరి భవిష్యత్తునూ తీర్చిదిద్దే విద్యాశాఖ బాధ్యతను మంత్రి లోకేష్ ఏరికోరి తీసుకున్నారని సీఎం అన్నారు. స్టాన్ ఫర్డ్ , కేంబ్రిడ్జి లాంటి విద్యా సంస్థల్లో చదువుకున్న ఆయన రాష్ట్రంలోని విద్యార్థులకూ మంచి నాణ్యమైన విద్యను అందిస్తారని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కు 2.28 కోట్ల మంది హాజరయ్యారన్నారు. గిన్నీస్ రికార్డు సాధించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, తల్లి పేరిట ప్రతీ విద్యార్థి ఒక మొక్క నాటేలా చర్యలు తీసుకున్నామన్నారు.

విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న దృశ్యం

మొక్కను సంరక్షిస్తూ పురోగతి నమోదు చేసేలా గ్రీన్ పాస్ పోర్టు ఇచ్చామని, విద్యార్థుల హాజరు, మార్కులు, ప్రవర్తన ఇలా అన్ని అంశాలను లీప్ యాప్ ద్వారా అందిస్తున్నట్లు తెలియజేశారు. విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాం, బూట్లు, బెల్టు, బ్యాగ్‌లు ఇచ్చాం. విద్యార్థులకు ఇచ్చిన కిట్లపై ఎలాంటి వ్యక్తుల ఫోటోలు పెట్టలేదు. వీటి కోసం రూ. 980 కోట్లు వ్యయం చేశాం. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన సన్నబియ్యంతో మద్యాహ్న బోజనం పెడుతున్నాం" అని అన్నారు. విద్యార్థుల్లో ప్రతిభ వెలికి తీసి వారిని ప్రోత్సహించేలా ఫైనింగ్ స్టార్స్ పేరిట అవార్డులు ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి పారిపోయిందని ఇప్పుడు అసలు, వడ్డీ కలిపి చెల్లించాల్సి ఉందని సీఎం అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొత్తచెరువు పాఠశాల స్థల దాతలైన అప్పన్నగారి అక్కమ్మ రామప్పల కుటుంబీకులైన పీవీ సూర్య నారాయణ, పార్వతమ్మ దంపతులను ముఖ్యమంత్రి సత్కరించారు. మరోవైపు డ్రగ్స్ వద్దు బ్రో అంటూ సమావేశంలో నినదించి విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం తల్లి పేరిట ఒక మొక్క నాటేలా విద్యార్థులకు ముఖ్యమంత్రి మొక్కలను పంపిణీ చేశారు. వాటి పురోగతిని నమోదు చేసేలా గ్రీన్ పాస్ పోర్టును కూడా అంది ంచారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులంతా ముఖ్యమంత్రి సమక్షంలో తమ తల్లులకు నమస్కరించి వారి నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం కొత్త చెరువు జెడ్పీ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు అందించే మద్యాహ్న భోజనాన్ని వారితో కలిసి కింద కూర్చుని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరగించారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ సైతం అక్కడే విద్యార్థులతో కలిసి మద్యాహ్న బోజనాన్ని తిన్నారు. పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న ఆహార పదార్థాల నాణ్యత, రుచి బాగుందని సీఎం కితాబిచ్చారు. అనంతరం సభా ప్రాంగణంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులనుబ ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు.

బాబా శత జయంతి ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తాం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

మహా సమాధిని దర్శించుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు. చిత్రంలో మంత్రి లోకేష్ ఎమ్మెల్యే.

పుట్టపర్తి రూరల్ , జులై 10, ప్రభాతవార్త

భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెం నాయుడు, ఎంపీ బి.కె.పార్థసారథి స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు దర్శించుకున్నారు. గురువారం కొత్తచెరువులో నిర్వహించిన మెగా పేరెంట్స్ మీట్ అనంతరం ప్రశాంతి నిలయంలోని శాంతిభవన్ కు 02: 20 గంటలకులకు చేరుకున్నారు. శాంతి భవన్ అతిథి గృహంలో మేనేజింగ్ ట్రస్టీ ఆర్జె రత్నాకర్ తో పాటు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్,కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, స్థానిక నాయకులు స్వాగతం పలికారు.అనంతరం గురుపౌర్ణమి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కలిశారు . 2:40 నిమిషాలకు సాయి కుల్వంత్ సభా మండపంలోని సత్యసాయి సమాధిని దర్శించుకొని ట్రస్ట్ వర్గీలతో ముచ్చటిస్తూ సత్యసాయి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సెంట్రల్ ట్రస్ట్ మరియు ప్రభుత్వం సమన్వయంతో పనిచేసి జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక వాహనంలో సత్యసాయి విమానాశ్రయానికి చేరుకొని బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి ప్రజా ప్రతినిధులు అధికారులు ఘనంగా వేడుకలు పలికారు.

సత్యసాయి సమాధిని దర్శించుకున్న కేంద్ర మంత్రి

పుట్టపర్తి రూరల్ జూలై 10 ప్రభాతవార్త :

సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అమోఘం అని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. గురువారం ప్రశాంతి నిలయంలో నిర్వహించే గురుపూర్ణిమ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు. జ్యోతి ప్రచురణ చేసి వేడుకలను ప్రారంభించారు. వేడుకలలో భాగంగా ప్రశాంతి భజన బృందం గురువందన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జూన్ 15న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించిన సాయి గాయత్రి జపం గిన్నిస్ బుక్ రికార్డు రావడంతో సత్యసాయి సమాధి చెంత ప్రధానం చేశారు. అనంతరం కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న త్రాగునీరు, విద్య, వైద్యం అమోఘమని పేర్కొన్నారు. గురువుకు అందరు సమానమేనని పేద ధనిక భేదాలు ఉండవు అన్నారు. ప్రశాంతి నిలయం నిస్వార్థమైన సేవకు, శాంతికి ప్రపంచానికే కేంద్ర బిందువు అని కొనియాడారు. సత్యసాయి బాబా లాంటి

సత్యసాయి ట్రస్ట్ సేవలు అమోఘం

- కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

గిన్నిస్ రికార్డును అందుకుంటున్న మంత్రులు, ట్రస్ట్ సభ్యులు

కారణజన్ములు మనదేశంలో పుట్టడం మన అందరి అదృష్టమని పేర్కొన్నారు. పుట్టపర్తిని దర్శించడం జన్మజన్మల అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ట్రస్ట్ కు గిన్నిస్ రికార్డు రావడం ఒక ఆధ్యాత్మిక చింతనకు మూలం అని పేర్కొన్నారు. అన్ని మతాలకు నిలయం పుట్టపర్తి పుట్టపర్తి ప్రశాంతి నిలయం అన్ని మతాలకు నిలయమని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం ప్రశాంతి నిలయంలో నిర్వహించిన గురుపూర్ణిమ వేడుకలలో కేంద్ర మంత్రి శివరాత్రి చౌహాన్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి పాల్గొన్న సాయి గాయత్రి మంత్ర జపంతో సెంట్రల్ ట్రస్ట్ కు గిన్నిస్ బుక్ రికార్డు రావడం పుట్టపర్తి ఆధ్యాత్మికతకు నిదర్శనం అన్నారు. సాయి సన్నిధిలో అన్ని మతాలవారు వచ్చి వేడుకలు నిర్వహించడం ఒక ప్రశాంతి నిలయంలోనే జరుగుతుందన్నారు. ప్రభుత్వాలు చేయలేని పనులను సైతం సత్యసాయి సంకల్పం తోనే చేశాడన్నారు. భారత సంస్క ృతి దేశానికి దిక్సూచి లాంటిదని పేర్కొన్నారు. అనంతరం సేవా సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వ్యవసాయ పనిముట్లను రైతులకు అందజేశారు.

పండుగ వాతావరణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

- ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పాల్గొన్న మంత్రి లోకేష్.. - చంద్రబాబుతో కలిసి విద్యార్థులతో ఇష్టాగోష్టి..

మెగా పేటీఎం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పాల్గొన్న దృశ్యాలు

అనంతపురం, జులై 10 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ సత్యసాయి జిల్లా జడ్పీ పాఠశాలలో జరిగిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పీటీఎం 2.0 కార్యక్రమం ఆద్యంతం పండుగ వాతావరణంలో కొనసాగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ముందుగా జూనియర్ కళాశాల ప్రాంగణానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాదాలకు మంత్రి నారాలోకేష్ నమస్కరించారు. అనంతరం తన నలుగురు పిల్లలకు తల్లికి వందనం పథకం కింద సాయం పొందిన పి.మాధవి, ఆమె నలుగురు పిల్లలు ముఖ్యమంత్రి పాదాలకు నమస్కారం చేసి ఆశీర్వాదం పొందారు. అనంతరం తల్లల గొప్పదనంతో పాటు తల్లికి వందనం పథకం గురించి తెలియజేసేలా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వాల్స్ ను ముఖ్యమంత్రితో కలిసి వీక్షించారు. ఫోటోలు దిగారు. అనంతరం ఎన్ సీసీ క్యాడెట్స్ గౌరవ వందనం మధ్య జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చేరుకున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా వారికి ఘనస్వాగతం పలికారు.

చంద్రబాబు గారితో కలిసి విద్యార్థులతో ఇష్టాగోష్టి : ముందుగా జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చేరుకున్న ముఖ్యమంత్రి, మంత్రి పదో తరగతి విద్యార్థులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థుల విద్యా ప్రగతి, అభిరుచి, ప్రవర్తన, ఆరోగ్యం హాజరు మొదలైన అంశాలతో కూడిన హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఒకే కుటుంబానికి చెందిన పదో తరగతి ఏ సెక్షన్‌కు చెందిన పి.రిహాన్ బాష, పి.జిగ్ను ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. అభిప్రాయాలు తెలుసుకున్నారు.

ఉపాధ్యాయుడిగా మారి పాఠాలు చెప్పిన చంద్రబాబు, విద్యార్థిగా మారి శ్రద్ధగా విన్న మంత్రి లోకేష్ : 8వ తరగతి బి-సెక్షన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ చేరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపాధ్యాయుడుగా మారి విద్యార్థులకు వనరులు అనే సబ్జెక్ట్‌పై క్లాస్ చెప్పారు. విద్యార్థిగా మారిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్.. ముందు బెంచీలో కూర్చొని చంద్రబాబునాయుడు చెప్పిన పాఠాన్ని శ్రద్ధగా విన్నారు. మానవ వనరులు అంటే ఏమిటి, సహజ వనరులు, పునరుత్పాదక వనరులు, పునరుత్పాదకం కాని వనరులపై విద్యార్థులకు ముఖ్యమంత్రి పాటం బోధించారు. విద్యార్థులతో ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.

మంత్రి లోకేష్‌ను ప్రశంసించిన ముఖ్యమంత్రి చంద్రబాబు..: భవిష్యత్‌లో విద్యార్థులు ఏం కావాలనుకుంటున్నారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అడిగి తెలుసుకున్నారు. పోలీస్, డాక్టర్, ఐఏఎస్, క్రికెట్ ప్లేయర్లు కావాలనుకునేవారు చేతులు పైకి ఎత్తాలని సూచించారు. వారంతా తమ లక్ష్యాన్ని చేతులు పైకి ఎత్తి చెప్పారు. విద్యార్థులకు ఆశయం ఉండాలని.. ఆశయ సాధన కోసం ఇప్పటినుంచే కష్టపడి చదవాలని మార్గదర్శకం చేశారు. అందరికీ గుడ్ లక్.. ఆల్ ది బెస్ట్ చెప్పారు. రాజకీయ నాయకులు కావాలనుకునేవారు చేతులు ఎత్తాలని ఈ సందర్భంగా మంత్రి నారాలోకేష్ అడగగా.. ఎవరూ చేయి పైకి ఎత్తలేదంటూ నవ్వులు పూయించారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. నారా లోకేష్ బాగా చదువుకున్నారు, మంత్రి అయ్యారు, తల్లికి వందనం అమలు చేశారా, లేదా.. పాఠశాలల్లో మార్పులు తీసుకువచ్చారంటూ ఆయనను ప్రశంసించారు. అనంతరం విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులు పరిశీలించారు. మార్కులపై ఆరా తీశారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఫోటోలు దిగారు.

మీ భవిష్యత్తు బాగుండేందుకు నిరంతరం శ్రమిస్తూనే ఉంటా..!

-ఉరవకొండలో అట్టహాసంగా మెగా పీటీఎం-2.0 కార్యక్రమం -మంత్రితోపాటు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

మెగా పీటీఎం-2.0 కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

విద్యార్థులతో కలిసి భోంచేస్తున్న మంత్రి, కలెక్టర్

ఉరవకొండ, జూలై 10 ప్రభాతవార్త

మీ భవిష్యత్తు బాగుండేందుకు నిరంతరం శ్రమిస్తూనే ఉంటానని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విద్యార్థులనుద్దేశించి అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0కు ఆయన జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు మిమ్మల్ని చదివించడానికి ఎన్ని ఇబ్బందులు పడుతుంటారో తాను ఆర్థిక మంత్రిగా రాష్ట్రంలో తల్లికి వందనం, ఉద్యోగుల జీతభత్యాలు, సామాజిక భద్రత పింఛన్లు తదితర వాటికి డబ్బులు సమకూర్చడానికి అన్ని ఇబ్బందులు పడుతుంటానన్నారు. ఉదయం మోదలు రాత్రి వరకు కూడా కష్టపడాల్సి వస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పడే కష్టాన్ని చూసి నేను మన పిల్లల భవిష్యత్తు కోసమే కష్టపడుతున్నానని ఆలోచించుకొని మీరు చూపే అభిమానంతో సరికొత్త ఉత్సాహం తెచ్చుకొని ముందుకెళుతుంటానన్నారు. మనిషి జీవితంలో కష్టాలు ఒక భాగమని వాటిని అదిగమించి ముందుకెళుతుండాలన్నారు. ఓటమి తరువాత వచ్చే గెలుపు కిక్కునిస్తుందన్నారు. మెజార్టీ భాగం ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చినవారేనన్న మంత్రి గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వారికి కష్టం విలువ తెలుసని అందుకే వారిలో నాయకత్వ లక్షణాలు మెండుగా ఉంటాయన్నారు. జంకును వదిలేసి ఆత్మవిశ్వాసంతో ముందుపోతే ప్రపంచం మీ పాదాల చెంతకు వస్తుందన్నారు. ఇదివరకు మార్కుల ఆధారంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చేవని ఇప్పుడు కమ్యూనికేషన్స్ స్కిల్స్ ఉంటేనే సక్సెస్ కాగలరని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఉరవకొండలో ప్రభుత్వ విద్య అభివృద్ధికి 1999 నుండి ఇప్పటివరకు జూనియర్ కళాశాలకు భవనాలు, బాలికల జూనియర్ కళాశాలకు భవనాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, డిగ్రీ కళాశాలకు సుబ్రమణ్యస్వామి ఆలయానికి చెందిన భూమి కొనగోలు చేసి నిర్మించడం లాంటి కార్యక్రమాలు అనేకం చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక విద్యార్థిపై ఏడాదికి 94వేల రూపాయలు ఖర్చు చేస్తోందని బాగా చదువుకొని సక్సెస్ కావాలన్నారు. మంచి విద్య కానుకలు, దోక్కా సీతమ్మ పేరుతో సన్న బియ్యంతో మధ్యాన్న భోజనం అందిస్తున్నామన్నారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు విమానంలో విజయవాడకు తీసుకెళ్లి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిపిస్తానని వచ్చే ఏడాది కూడా ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఇంటర్నెట్‌లో అవకాశాల కోసం సెర్చ్ చేయాలని మంత్రి పయ్యావుల కేశవ్ సూచించారు.

మెగా పీటీఎం గిన్నిస్ బుక్‌లో ఎక్కే అవకాశం ఉంది:

రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు జరుగుతున్న మెగా పీటీఎం-2.0 కార్యక్రమం గిన్నిస్ బుక్ ఎక్కే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో కోటి మంది విద్యార్థులు చదువుతుంటే వారి పేరెంట్స్‌తో కలిసి 2.5 కోట్ల మంది ఒకేరోజు సమావేశం కావడం సరికొత్త రికార్డు అన్నారు. ఉరవకొండలో జరిగిన మెగా పీటీఎం-2.0 కార్యక్రమంలో కలెక్టర్ ప్రసంగించారు. కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ మారుతున్న కాలంలో ఏఐ, టెక్నాలజీతో సర్వతోముఖాభివృద్ధి ఎలా చెందాలన్న విషయమై పిల్లలు, ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలన్నారు. మంచి మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ కార్యక్రమం కింద అవార్డులను అందించడం జరుగుతోందని రాష్ట్రస్థాయిలోనూ జిల్లాకు చెందిన విద్యార్థులు షైనింగ్ స్టార్స్‌గా నిలిచారన్నారు. ప్రతి విద్యార్థి గ్రీన్ పాస్‌పోర్ట్ తీసుకొని తమ తల్లి పేరుతో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. స్టేట్ ఏఐటీబీలో అనంతపురం జిల్లాకు 12 పెద్ద ఎంపెనీలు ముఖ్యంగా గ్రీన్ ఎనర్జీ కంపెనీలు రావడానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఎంతో కృషి చేశారన్నారు. జిల్లాలకు సంబంధించి చిన్న, పెద్ద పనులు ఏవైనా ఉన్నా ఫైనాన్స్ క్లియరెన్స్ ఇవ్వడానికి మంత్రి ఎంతో చొరవ చూపుతున్నారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి డి.తిప్పేనాయక్, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఎంపీడీవో బి.వి.రవ్విప్రసాద్, ఎంఈవోలు హెచ్.ఈశ్వరప్ప, పి.రమాదేవి, ఏఎస్‌డబ్ల్యూవో కె.రామ్మోహన్, ఎస్.కె.ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ళు ఎం.కృష్ణమూర్తి, ఎస్.షాషావలి, ఉన్నత పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ, ఎస్ఎంసీ ఛైర్మెన్ బి.గోపాల్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి భోంచేసిన మంత్రి, కలెక్టర్:

మెగా పీటీఎం-2.0 కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్, కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ విద్యార్థులతో కలిసి భోంచేశారు. సమావేశం అనంతరం వారు కళాశాలను సందర్శించి విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పథకాలపై చేసిన స్కిట్లు, అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మంత్రి, కలెక్టర్ కార్యక్రమంలో పాల్గొనడానికి కళాశాలకు చేరుకోగా అపూర్వ సాగతం లభించింది. మంత్రి, కలెక్టర్‌తో సెల్ఫీలు దిగడానికి విద్యార్థులు ఎగబడటం కనిపించింది. మంత్రి సమావేశం ప్రారంభంలో కొద్దిసేపు విద్యార్థుల మధ్యకు వెళ్లి కూర్చొవడం విశేషం.

టేకులోడు బాలికల గురుకుల పాఠశాలలో పేరెంట్ టీచర్స్ మీటింగ్

తల్లులకు పాదాభివందనం చేస్తున్న పిల్లలు

కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

చిలమత్తూరు, జూలై 10 ప్రభాతవార్త

మండలంలోని టేకులోడు మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో గురువారం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిదండ్రులను పాఠశాలలోకి స్వాగతం పలుకుతూ చిన్నారుల నృత్య ప్రదర్శనతో అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించడం, పాఠశాల యొక్క విద్యార్థిని తల్లి పేరుతో మొక్కలు నాటడం, తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వారి తల్లులకు పాదాభివందనం చేయడం జరిగింది. అనంతరం ప్రిన్సిపల్ శోభారాణి పాఠశాల యొక్క విజయాలను తెలియచేశారు. సైనింగ్ స్టార్ విజేతలుగా నిలిచిన 10వ తరగతి గంగా, శ్రావణి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం అక్షయలు వారు విజయాన్ని సాధించడానికి ఏ విధంగా కృషి చేశారు పిల్లలందరికీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ సల్మాన్‌రాజ్, ఎంపిడిఒ, టిడిపి మండల కోఆర్డినేటర్ రంగారెడ్డి, ఎంపిపి అంజినప్ప, పదవీ విరమణ పొందిన కళాశాల అధ్యాపకుడు రమణారెడ్డి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పవిత్ర, పాఠశాల ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని సిఎంకు వినతి

ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతిపత్రం అందచేస్తున్న బేకరి గంగాధర్

చిలమత్తూరు, జూలై 10 ప్రభాతవార్త

జిల్లాలో మాదిగల, మాది ఉప కులాలు, ఎస్‌సిల పురోగతికి సంబంధించి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఎస్‌సి కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బేకరి గంగాధర్ వినతిపత్రంనఅందచేశారు. జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును పుట్టపర్తి విమానాశ్రయంలో బేకరీ గంగాధర్ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందచేశారు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

- పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు అడుగు

మొక్క నాటుతున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, జూలై 10 ప్రభాతవార్త

ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని 1వవార్డు మున్సిపల్ హైస్కూల్‌లో గురువారం పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి వార్డు కౌన్సిలర్ ఎం.రంగనాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌళిక వసతులు ఏర్పాటు చేసి పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనం, వారి ఆరోగ్యం దృష్టిలో వుంచుకుని వారికి ఆరోగ్య పరీక్షలు ప్రభుత్వమే చేయిస్తోందన్నారు. ఇలా ప్రతినెల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సమావేశం ఏర్పాటు చేసుకొని పిల్లల భవిష్యత్తు కోసం ఒక అడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఎం.రంగనాథ్‌రెడ్డి, బింగి ప్రభాకర్, బింగి ప్రవీణ్, చల్లా రఘునాథ్, సచివాలయ ఎడ్యుకేషన్ సెక్రెటరీ ఉషారాణి, విఆర్ఒ గుర్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు

కృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ అధ్యక్షులు దాదం శివారెడ్డి

నల్లచెరువు జూలై 10. ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వెలసిన శ్రీకృష్ణ మందిరం నందు శ్రీకృష్ణుడు కి ప్రత్యేక పూజలు ఆలయ అధ్యక్షులు దా దం శివారెడ్డి మాజీ టెంపుల్ చైర్మన్ భాస్కర్ రెడ్డి. ఆధ్వర్యంలో గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.. ఆమె అర్చకులు సుబ్రహ్మణ్యం స్వామి సురేష్ స్వామి ఉదయం మంగళ స్నానాలు గంధం కుంకుమ పాలాభిషేకాలు అర్చనలు. ధూప దీప నైవేద్యాలతో. ప్రత్యేక పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం శ్రీకృష్ణ శ్రీకృష్ణుడికి దర్శించుకునేందుకు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. బూచిపల్లి నరసింహారెడ్డి. జి వెంకటరమణ. మనీ నాయుడు, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు చక్కదిద్దేందుకే పేరెంట్ మీట్

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ సురేష్

ఓబుళదేవరచెరువు, జూలై 10, ప్రభాతవార్త

విద్యార్థుల భవిష్యత్తును చక్కదిద్దేందుకు మెగా టీచర్ పేరెంట్ మీట్ చక్కని వేదిక అని మండల విద్యాశాఖ అధికారి సురేష్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం పాఠశాల కమిటీ ఛైర్మెన్ శ్రీనివాసులు అధ్యక్షతన మెగా పేరెంట్ మీట్ 2.0 కార్యక్రమానికి ఎంఈఓ సురేష్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర ్భంగా ఎంఈఓ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం విద్యారు ్థల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహిస్తోందన్నారు. ఈ సమావేశాల ద్వారా విద్యార్థి నడవడిక, వ్యవహారశైలి, చదువుతున్నాడా, చెడుతిరుగల్లు తిరుగుతున్నాడా వంటి విషయాలు ఉపాధ్యాయులకు తెలుస్తుందన్నారు. దీంతో విద్యార్థిని గాడిలో పెట్టి విద్యార్థులకు జ్ఞానోదయం చేసి క్రమశిక్షణ గల విద్యార్థిగా మార్చేందుకు ఇది దోహదం చేస్తుందన్నారు. విద్యార్థులు కడుపునిండా బోంచేసి చదువుకోవాలన్నా సంకల్పంతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా సన్నబియ్యం అందించిందన్నారు. ఇంట్లో ఎంత మంది చదువుతున్నా అందరికి తల్లికివందనం పథకం ద్వారా రూ 13 వేలు అందించిందన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దిందన్నారు. కనుక ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ లక్ష్య సాధన దిశగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు శిరీష, ఉపాధ్యాయులు గౌరిశంకర్, విజయకుమార్, పిఈటి గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పేరెంట్ టీచర్ మీట్

పూర్వవిద్యార్థిని సన్మానిస్తున్న ఉపాధ్యాయబృందం

ఓబుళదేవరచెరువు, జూలై 10, ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం మెగా పేరెంట్ టీచర్ సమావేశాలు 2.0 ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల ఛైర్మెన్లు అధ్యక్షతన ఆత్మీయ సమావేశాలు జరిగాయి. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఇలాంటి సమావేశాలు దోహదం చేస్తాయని తల్లిదండ్రులు అన్నారు. గౌనిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థి మల్లెల రమేష్‌ను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.

ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

నల్లమాడ జూలై 10 ప్రభాతవార్త

స్థానిక షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలను షిరిడి సాయి ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షిరిడి సాయిబాబా ను ప్రత్యేక అలంకరణ చేసి హోమాలు, అభిషేకాలు, పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా షిరిడి సాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు 3,000 మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ గురు పౌర్ణమి వేడుకలకు వందలాది మంది భక్తులు, ప్రజలు హాజరై భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాన్ని గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, జూలై 10 ప్రభాతవార్త

గురుపౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పట్టణంలోని సంజీవ నగర్ 5వరోడ్డులో వెలసిన శ్రీశివసాయి మందిరంలో షిరిడిసాయి బాబాను గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కడపరోడ్డు వున్న సాయిబాబా దేవాలయాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

... ఫలించిన పల్లె ప్రయత్నాలు

మొదటిపేజీ తరువాయి...

100వ శతజయంతి రాష్ట్ర పండుగ సందర్భంగా పుట్టపర్తి అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా 2014 2019 లో అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో కొత్తచెరువు ప్రభుత్వ పాఠశాల మైదానంలో మంజూరైన ఇండోర్ స్టేడియం గత వైసిపి పాలనలో నిధులు లేక అర్ధాంతరంగా ఆగిన ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర ముఖ్యమంత్రి కోరారు. గత టిడిపి హయాంలో అప్పటి మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక చొరవతో బుక్కపట్నంలో మంజూరైన డిగ్రీ కళాశాల మరియు మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల వసతి గృహం నిర్మాణ పనులు వైసీపీ ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు చేయక అర్ధాంతరంగా పనులు ఆగిపోయాయని వీటిని సకాలంలో పూర్తిచేసేలా ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయాలని ప్రత్యేకంగా కోరారు . కొత్తచెరువు ,బుక్కపట్నం, పుట్టపర్తి కేంద్రంగా రింగురోడ్డు నిర్మాణానికి 2014 నుంచి 2019 వరకు కొనసాగిన మన ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా మీరు ఇచ్చిన హామీ మేరకు ఈ రింగ్ రోడ్డు నిర్మాణ పనుల కు నిధులు మంజూరు అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే ప్రత్యేకంగా కోరారు. బుక్కపట్నం కొత్తచెరువు పుట్టపర్తి కేంద్రంగా జాతీయ రహదారులను అనుసంధానిస్తూ నూతన రహదారుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు బుక్కపట్నం చెరువు కింద ముంపురైతులకు ప్రభుత్వం నుంచి తగిన పరిహారం మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. నూతనంగా ఏర్పడిన సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంలో క్రీడాకారుల సౌకర్యార్థం స్టేడియాన్ని మంజూరు చేయాలని కోరారు. ఓడి చెరువు మండల కేంద్రంలో శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా మార్పు చేసి నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. నూతనంగా ఏర్పడిన సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంలో జిల్లాస్థాయి ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటుచేసి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ప్రత్యేకంగా కోరారు. పుట్టపర్తి నియోజకవర్గాన్ని హార్టికల్చర్ హబ్ గా గుర్తించి దానిమ్మ మామిడి అరటి చీని పండ్ల తోటల రైతులకు ప్రత్యేక రాయితీ ఇచ్చి మార్కెట్ సౌకర్యం కల్పించాలని ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు.

... స్వర్ణాంధ్ర వైపు పరుగులు పెట్టిస్తున్నారు

మొదటిపేజీ తరువాయి...

కోసం ఏపీకి ఒక గొప్ప రాజధాని ఉండాలని మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో దూర దృష్టితో ఆలోచన చేసి దేశ విదేశాల్లో ఉన్న రాజధానులకు దీటుగా రాష్ట్రానికి అమరావతి రాజధాని నిర్మాణాన్ని చేపట్టాడని గుర్తు చేశారు. రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి 15 వేల కోట్లు తీసుకురావడంజరిగింది ఇది ఎంతో గొప్ప నాయకుడికి ఉన్న నాయకత్వ లక్షణాలని ఎమ్మెల్యే పల్లె సింధురా రెడ్డి చంద్రబాబును అభివర్ణించారు. అదేవిధంగా మన యువ నాయకుడు రాష్ట్ర విద్యా, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు యువ గళంలో రథసారథిగా టీడీపీ కార్యకర్తలకు గుండెచప్పుడుయై ,ప్రతి యువతకు కలలు కనే శక్తిగా ఆ కళల సహకారాన్ని నిజం చేసేలా స్ఫూర్తి నిచ్చే యువ నాయకుడు మన నారా లోకేష్ బాబు అని కొనియాడారు. ఈరోజు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ బాబు విద్యారంగంలో సమూలమైన సమగ్రమైన మార్పులు తీసుకొచ్చారని పేర్కొన్నారు. విద్యారంగంలో అనేక కొత్త పాలసీలను అమలు చేస్తున్నారని తెలిపారు. విద్యారంగంలో మంత్రిగా నారా లోకేష్ బాబు తీసుకొచ్చిన విద్యా విధానాలను ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేసే విధంగా ఏపీ వైపు చూస్తున్నాయన్నారు. ఏపీ విద్య

03ATP10_03ATP10.qxd 10-07-2025 PM 11:36 Page 1

స్థానిక ఎస్వీ డిగ్రీ, పీజీ కళాశాలలో గురుపౌర్ణమి వేడుకలు

అనంతపురం న్యూటౌన్, జులై 10 ప్రభాతవార్త

స్థానిక ఎస్వీ డిగ్రీ, పీజీ కళాశాలలో సంస్కృత శాఖ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర్ రెడ్డి పాల్గొని వ్యాస మహర్షి చిత్రపటానికి పుష్పమాలను సమర్పించి దీపప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గురుపౌర్ణమి విశిష్టతను తెలియజేశారు. గురువును, గోవిందుడిని పక్కన బెట్టి ఎవరికి నమస్కారం చేస్తానంటే గురువుకే నమస్కరిస్తాను. కారణం గోవిందుడున్నాడని చెప్పింది గురువే కదా అని గురువు గొప్ప తనాన్ని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వరప్రసాద్ గారు మాట్లాడుతూ.. జ్ఞానానికి మూలం విద్య ఆ విజ్ఞానాన్ని నేర్పేవాడే గురువు, మానవాళికి ఆధ్యాత్మిక సంస్కారాన్ని అందించిన వ్యాసుని పుట్టిన రోజే వ్యాస పౌర్ణమి అన్నారు. "సంస్కృత శాఖాధిపతి డాక్టర్ అంకె ఆదెప్ప మాట్లాడుతూ" సనాతన ధర్మంలో గురువును భగవంతునికి భక్తునికి మధ్య సంధాన కర్తగా భావిస్తారనీ, వేదవ్యాసునడు మానవజాతికి ఆద్యాత్మిక వారసత్వాన్ని మిగిల్చివెళ్ళారన్నారు. కాబట్టి ఆయనను మానవాళి కంతటికీ గురువుగా భావిస్తారన్నారు. వేదకాలపు సంస్కృతి నంతా నాలుగు వేదాల్లో సంకలనం చేశారు. లోకానికంతటికి జ్ఞానాన్ని అందించిన గురువు వ్యాసుడు కాబట్టి అతని జన్మతిథి అయిన ఆషాడం శుద్ధ పౌర్ణిమను గురు పూర్ణిమగా జరుపుకోవడం ఆచారమైనదన్నారు. అంతేగాని ఈ మధ్య పుట్టిన బాబాల పుట్టిన రోజు కాదన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ శాఖాధిపతి డాక్టర్ శ్రీనివాసులు, తెలుగు శాఖాధిపతి డాక్టర్ మురళీ, ఏ.ఓ శ్రీనాథ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు. అనంతరం గురుపౌర్ణమి మహోత్సవాన్ని పురస్కరించుకుని జరిపిన వ్యాస, వక్తృత్వ పోటీల లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

మాట్లాడుతున్న సంస్కృత శాఖాధిపతి డాక్టర్ అంకె ఆదెప్ప

ఐఎఫ్‌టియు నగర కమిటీ కార్యాలయం ఏర్పాటు

అనంతపురం, జులై 10 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలో గురువారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) నగర కమిటీ కార్యాలయమును శ్రీకంఠం సర్కిల్ ముందర వెంకటేశ్వర స్వామి టెంపుల్ ఇండియన్ పెట్రోల్ బంక్ ఆపోజిట్‌లో ఐఎఫ్‌టియు నగర అధ్యక్షులు దావీద్ సభాధ్యక్షునిగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్, జిల్లా అధ్యక్షులు ఏసు రత్నం, బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు గద్దల నాగభూషణం, మాదిగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు వసులూరు ఓబులేసు, ఓపిడిఆర్ జిల్లా కార్యదర్శి ఉపేంద్ర, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెద్దన్న, న్యాయ సామాజిక వేదిక జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప, ఆదినారాయణ మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పరిపాలనలో కార్మిక వర్గం మీద ఉక్కు పాదాన్ని మోపి కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడిదారులకు, బహుళ జాతి కంపెనీలకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొస్తున్నారన్నారు. దీనిని వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు చంద్ర చర్ల హరి, విద్యార్థి నిరుద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు రామన్న, హమాలీ యూనియన్ నాయకులు లింగమయ్య, రాంరెడ్డి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి లోకేష్ సురేష్, కుల నిర్మూలన పోరాట సంఘం జిల్లా నాయకులు ఓబులయ్య, ఐఎఫ్‌టియు జిల్లా కమిటీ సభ్యులు జిలాన్ తదితరులు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు కమిటీ సభ్యులు, నరసప్ప ఓబులమ్మ కుమార్ నాగభూషణం సరోజమ్మ, నాగరత్న, దాదుబీ, రామాంజనేయులు, సత్తార్, రాందాస్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐఎఫ్‌టియు నేతలు

ఇన్ఫోసిస్ కంపెనీ స్పాన్సర్ చేసే పద హైదు రోజుల శిక్షణా కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, జులై 10 ప్రభాతవార్త

స్థానిక యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో ఇన్ఫోసిస్ కంపెనీ స్పాన్సర్ చేసే పదహైదు రోజుల శిక్షణా కార్యక్రమం ఘనంగా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమంలో ఇన్ఫోసిస్ కంపెనీ అఫర్ చేసినటువంటి ప్రీమియర్ బ్యాంకర్ కోర్స్ గురించి ట్రైనర్ యం.శ్రీకాంత్ విద్యార్థులకు వివులంగా వివరించారు. కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధరరెడ్డి మాట్లాడుతూ.. అవకాశాలు ఊరికే దొరకవు మనమే సృష్టించుకోవాలి. కావున విద్యార్థులకు ఇన్ఫోసిస్ కంపెనీ స్పాన్సర్ చేసే పదహైదు రోజుల శిక్షణా కార్యక్రమం ఇదొక గొప్ప సువర్ణ అవకాశం కావున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ మాట్లాడుతూ.. మనం విజయం సాధించాలంటే ప్రతి యొక్క విద్యార్థి తమను తాము నమ్మాలన్నారు. మారుతున్న కాలానుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త విషయాలను నేర్చుకుంటూ ముందుకెళ్లాలన్నారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఏ.శ్రీనాథ్ మాట్లాడుతూ.. శిక్ష ణా కార్యక్రమం విద్యార్థులు వినడమే కాకుండా ఆచరణాత్మకంగా ఆచరిస్తే తమ భవిష్యత్తును తీర్చుదిద్దినవారవుతారని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్ర మంలో ప్లేసెమెంట్ అధికారి యస్.సాయిరామ్, ఐసీటీ అకాడమీ ప్రతినిధులు ప్రశాంత్, ప్రవీణ్ కుమార్ మెం టార్స్ నాగలక్ష్మి, లక్ష్మిరం గమ్మ, అధ్యాపక బృందం విద్యా ర్థులు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమానికి హాజరైన వారు

పెండింగ్‌లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

- రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద ॥ ధర్నా
- యూనివర్సిటీ ఎఐఎస్ఎఫ్ ఎస్‌కె రమణయ్య

అనంతపురం న్యూటౌన్, జులై 10 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జిఒ 77ను వెంటనే రద్దు చేయాలి. పెండింగ్‌లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 11వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎస్‌కె యూనివర్సిటీలో పత్రికా విలేకరుల సమావేశంలో రమణయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈ నెల 11వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమానికి పిలుపునిచ్చారు. అందులో భాగంగా అనంతపురం నగరంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువుల దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల సమయాన్ని పాత పద్ధతుల్లోనే కొనసాగించాలని డిమాండ్ చేయడం జరిగింది.

ఎస్‌కె రమణయ్య

సాయి విజ్ఞాన్‌లో మెగా పిటిఎం, గురు పౌర్ణమి వేడుకలు

అనంతపురం న్యూటౌన్, జులై 10 ప్రభాతవార్త

స్థానిక మూడవ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ మీట్, గురు పౌర్ణమి వేడుకలలో పాఠశాల డైరెక్టర్లు ఎం.పీ శ్రీనివా సులు, సి.కరుణాకర్ బాబు, ప్రిన్సిపల్ జి.లావణ్య రామ్ పాఠశాల బృందం, సచివాలయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాలొన్నారు. అలాగే పూర్వ విద్యార్థులు సామాజిక సేవ కార్యకర్తలుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా పాఠశాల యాజమాన్యం వారు తల్లిదండ్రుల నుండి సలహాలు సూచనలు తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గో గ్రీన్ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత గురించి చెప్పుకొని రాష్ట్ర ప్రభుత్వం వారు అందించిన మొక్కలను తల్లితండ్రులకు పంపిణీ చేసి, పాఠశాల ఆవరణలో తల్లిదండ్రులు చేత కొన్ని మొక్కలు నాటించారు. చివరిగా పాఠశాల యాజమాన్యానికి ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. పై కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు తమ పిల్లలకి పరిసరాల పట్ల, ఆధ్యాత్మిక విషయాల పై అవగాహన కల్పించినందుకు పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

మొక్కలు నాటి నీటిని పోస్తున్న దృశ్యం

ఘనంగా గురుపూజోత్సవం

అనంతపురం న్యూటౌన్, జులై 10 ప్రభాతవార్త

స్థానిక రెండవ రోడ్డులో కల మహతి సంగీత పాఠశాలలో గురు పౌర్ణమి సందర్భంగా గురు పూజ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల సభ్యులందరూ తమ గురువు గారైన కె.వి.మహీధర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శిష్య బృందం విజ్ఞాన్ స్కూల్ డైరెక్టర్ యం.పి.శ్రీనివాసులు, టీచర్ శ్రీనివాసులు, ప్రొఫెసర్ సుధాకర్ బాబు, లంకా ప్రసాద్, నాగరాజు, శివరంగయ్య, శ్రీనివాస్, అంజనేయులు, ఆదినారాయణ రెడ్డి, రమారెడ్డి, ఝాన్సీ, ఇందిర, గాయత్రి, వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మోక్షిత్ పాఠశాలలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

అనంతపురం న్యూటౌన్, జులై 10 ప్రభాతవార్త

మోక్షిత్ స్కూల్‌లో ఘనంగా గురు పౌర్ణిమ, మెగా పి.టి.ఎం ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథులు, తల్లి దండ్రులు, పూర్వపు విద్యార్థు లు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని అన్ని కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా కరెస్పాండంట్ సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్వ్ లక్ష్మి తల్లి దండ్రులతోను ఉపాధ్యాయులతోను విద్యార్థుల భవిష్యత్తు గురించి మాట్లాడడం జరిగింది.

గురు పౌర్ణమి సందర్భంగా మాట్లాడుతున్న కరస్పాండెంట్ సుబ్బారెడ్డి

జూలై 12 న తాడేపల్లిలో మంద కృష్ణ మాదిగ గారికి ఆత్మీయ సన్మానం

- ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్

అనంతపురం న్యూటౌన్, జులై 10 ప్రభాతవార్త

ఈనెల 12న గుంటూరు జిల్లా తాడేపల్లిలోని సిఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎంఈఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకి ఆత్మీయ సన్మానం నిర్వహించనున్నట్లు ఆ సంఘం నేతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారులు, ఎంఈఎఫ్ జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, మాదిగ ఉద్యోగులు తప్పనిసరిగా అటెండ్ కావాలని పిలుపునిచ్చారు.

బ్యాంక్ అభివృద్ధికి సమిష్టి కృషి చేద్దాం వివిధ అంశాలపై బ్యాంకు మేనేజర్లకు దిశా నిర్దేశం

అనంతపురం వైద్యం జులై 10 ప్రభాతవాబ్యాంకు అభివృద్ధి కోసం బ్యాంకు సిబ్బంది పాలకవర్గం సమిష్టిగా కృషి చేద్దామని ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంతిమడుగు కేశవరెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎడిసిసి బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ల సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బ్యాంక్ చైర్మన్ మాట్లాడుతూ బ్రాంచీ మేనేజర్ల కు ప్రధానంగా ఐదు అంశాలపై ప్రత్యేక దృష్టి కనపరిచి 2025 26 సంవత్సరాలకి తమకు నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. డిపాజిట్ల సేకరణ, రుణ వితరణ ,రుణ వసూళ్లు ,లీగల్ కవరేజ్ , నిరర్థక ఆస్తుల తగ్గింపు ప్రధానంగా ఈ అంశాలపై సమీక్ష చేశారు. అలాగే ఖాతాదారులకు నాణ్యమైన సేవలను అందించాలని అధికారు లను ఆదేశాలు జారీ చేశారు. బ్యాంకు బ్రాంచీలకు సొంత భవనానా లు ఉన్నచోట వాటిని ఆధునికరణ చేసి ఇతర వాణిజ్య బ్యాంకులకు దీటుగా సేవలను అందిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో బ్యాంకు సీఈఓ కే సురేఖ రాణి , ఆప్కాబ్ నోడల్ అధికారి సురేంద్ర , బ్యాంకు డీజీఎంలు రాంప్రసాద్, సుఖదేవ్ బాబు, విజయ్ చంద్ర రెడ్డి గ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంతిమడుగు కేశవరెడ్డి

గురుపౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులు

అనంతపురం కలెక్టరేట్, జూలై 10 ప్రభాతవార్త

గురుపౌర్ణమి సందర్భంగా అనంతపురంలోని పలు ఆలయాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన సతీమణి శ్రీలక్ష్మీతో కలిసి మారుతీనగర్‌లోని శ్రీషిరిడిసాయిబాబా ఆలయానికి వెళ్లారు. అలాగే 3వ రోడ్డు, వేమన టెలిఫోన్ భవన్ వద్ద బాబా ఆలయాల్లో కూడా పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేకంగా అర్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బాబా దర్శనం అనంతరం పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ శ్రీషిరిడిసాయినాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై వుండాలని ఆకాంక్షించారు. బాబా కృపా కటాక్షాలతో నగరాభివృద్ధి జరగాలని ఆయన కోరుకున్నారు.

కళాకారుల సంక్షేమానికి బిజెపి కృషి చేస్తుంది

- సన్మాన కార్యక్రమంలో నేతలు

అనంతపురం సిటీ, జులై 10 ప్రభాతవార్త

ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించేలా పౌరాణిక నాటిక రంగంలో రాణిస్తున్న కళాకారుల సంక్షేమానికి బిజెపి కృషి చేస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, సీనియర్ నేత చిరంజీవిరెడ్డిలు పేర్కొన్నారు. గురు పౌర్ణమిని పురస్కరించుకుని రంగస్థల పౌరాణిక రంగంలో నిష్నాతులైన కళాకారులు కందుకూరు విశిష్ట, పురస్కారం అందుకున్న వారిని బిజెపి నేతలు గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేష్, చిరంజీవి రెడ్డిలు మాట్లాడుతూ.. ఎటువంటి ఆదాయం లేకున్నా గత 40 ఏళ్లుగా నాటకాలపై మక్కువతో పౌరాణిక నాటకాలతో మన చరిత్రను ప్రజలకు గుర్తు చేస్తుండటం అభినందించ దగ్గ విషయమన్నారు. జిల్లా నుంచి 14 మందికి పైగా కందుకూరు వీరేశ లింగ విశిష్ట అవార్డులను అందుకోవడం శుభ పరిణామం అన్నారు. అవార్డులు అందుకున్న కళాకారులను బిజెపి సన్మానిం చడమే కాకుండా భవిష్యత్తులో వారి సమస్యల పరిష్కారానికి తోడుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, పార్టీ నేతలు వెంకటేశ్వర్‌రెడ్డి, రత్నమయ్య, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

కళాకారులను సన్మానిస్తున్న బిజెపి నేతలు

ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు సిఫార్సులు చేయించుకునే రోజులు వస్తాయి

- గత ఐదేళ్లలో నాశనమైన విద్యా వ్యవస్థను మంత్రి లోకేష్ గాడిలో పెట్టారు
- మెగా పిటిఎం 2.0 కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం కలెక్టరేట్, జులై 10 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయుల మధ్య మంచి సమాచారం సంబంధాలు వుండాలని అందుకోసమే మెగా పీటీఎం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో గురువారం మెగా పిటిఎం 2.0 కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. నగరంలోని కేఎస్ ఆర్ జూనియర్ కళాశాల, శ్రీకృష్ణదేవరాయల మున్సిపల్ హైస్కూల్, కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇందులో భాగంగా విద్యార్థు లకు మొక్కలు పంపిణీ చేసి గ్రీన్ పాస్ పోర్టులను కూడా అంద చేశారు. కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు, తల్లిదం డ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కెఎస్ఆర్ కళాశాలలో విద్యార్థినుల చేత తల్లుల పాదాలకు పుష్పాలు సమర్పించి పాదాభివందనం చేయిం చారు. శ్రీకృష్ణదేవరాయ పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్‌ను సొంత ఖర్చులతో నిర్మిస్తామని హామీతో పాటు జూనియర్ కళాశాలలో ఎస్సి, ఎస్టి హాస్టల్ కావాలని కోరగా కచ్చితంగా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ మెగా పిటిఎం కార్యక్రమం తనకు ప్రత్యేక అనుభూతినిచ్చిందన్నారు. గత ఐదేళ్లలో విద్యావ్యవస్థ నాశనమైందని దీనిని ఛాలెంజింగ్‌గా తీసుకొని మంత్రి నారా లోకేష్ విద్యాశాఖ బాధ్యతలు చేపట్టారన్నారు. ఏడాది కాలంలోనే విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారన్నారు. నేడు పాఠశాలల్లోనూ, విద్యా బోధనా విధానంలో కూడా మార్పులు వచ్చాయన్నారు. మధ్యాహ్నం భోజనానికి సన్న బియ్యం కూడా అందిస్తున్నట్లు తెలిపారు. అనంతపురం నగరంలోని ఏడు ప్రాథమిక పాఠశాలలను అప్ గ్రేడ్ చేసినట్లు వివరించారు. తల్లికి వందనం పథకం పాఠశాల ప్రారంభమైన రోజే ఇవ్వడంపై ప్రతి తల్లి సంతోషంగా ఉన్నారన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలకు ఉన్న అందరికీ ఈ డబ్బు అందిందన్న ఆనందం కనిపిస్తోందన్నారు. ఇది వారి పిల్లల చదువుకు ఎంతగానో ఉపయోగ పడుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమాలలో అనంతపురం నగరపాలక సంస్థ కమీషనర్ బాలస్వామి, అనంతపురం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, టిఎన్‌టియుసి ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణం, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌యాదవ్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిఎన్‌టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్‌కుమార్, టిడిపి నాయకులు సాకే జయప్ప, కదిరప్ప, నెట్టెం బాలకృష్ణ, వడ్డే భవాని, రమాదేవి, కృష్ణం రఘు, చెరుకుతోట పవన్‌కుమార్, ముస్తాక్, పాఠశాలల అధ్యాపకులు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే

రైతులకు, యువతకు ఉపయోగపడేలా పరిశ్రమలు ఏర్పాటు చేయండి

- కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్‌కు ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి

అనంతపురం కలెక్టరేట్, జూలై 10 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో రైతులకు, యువతకు ఉపయోగపడే విధంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్‌కు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొనేందుకు కేంద్రమంత్రి పుట్టపర్తికి వచ్చారు. అదే సమయంలో మెగా పిటిఎం కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రి నారా లోకేష్ కొత్తచెరువుకు వచ్చారు. ఈ ఇద్దరు మంత్రులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పుట్టపర్తి విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యే దగ్గుపాటికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన అనంతపురం నియోజకవర్గ పరిధిలో ఎక్కువమంది నిరుద్యోగ యువత వున్నారని వారికి ఉద్యోగాలు కల్పించేలా వ్యవసాయ అనుబంధ రంగ పరిశ్రమలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఎక్కువగా పండ్ల తోటలు, వేరుశనగ, మిర్చి, టమోటా వంటి పంటలు సాగవుతున్నాయని వీటికి అనుబంధంగా వుండే పరిశ్రమలు ఏవైనా ఏర్పాటు చేస్తే ఇటు రైతులకు అటు యువతకు ఉపయో గప డతాయని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిం చారు. అన్ని అంశాలు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఇద్దరు మంత్రు లకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వీడ్కోలు పలికారు.

కేంద్ర మంత్రిని కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

సర్వం సాయి మయం అంటూ సాగిన గురు పౌర్ణమి వేడుకలు

అనంతపురం వైద్యం జులై 10 ప్రభాతవార్త

ఆషాడ శుద్ధ పౌర్ణమి ఈసారి గురు ప్రీతికరమైన గురువారం నాడు రావడంతో గురుపౌర్ణమి వేడుకలు పోటెత్తిన భక్తజన సందోహం నడుమ ఆధ్యాత్మికానందం కల్గించాయి. వాడవాడలా గురు పౌర్ణమి వేడుకలు వైభవోపేతంగా సాగాయి. లోకానికి జ్ఞాన మూర్తిగా పూజలందుకుంటున్న సాయినాథుని దర్శనంతో భక్తులు పులకించిపోయారు.

సద్గురువులకు ప్రతీకగా నిలిచి పూజలం దుకుంటున్న శ్రీ శివబాలయోగి ఆశ్రమం, పాతూరు, జడ్పీ ఎదురుగా ఉన్న దత్తమందిరాలు, శారదానగర్ శ్రీ శృంగేరీ శారదా శంకరమఠం, హెచ్చెల్సీ కాలనీలోని వలీస్వామి ఆశ్రమం, మొదటిరోడ్డు శ్రీకాశీవిశ్వేశ్వరాలయం, కమలానగర్ లోని శ్రీసద్గురు రాజ్యలక్ష్మమ్మ ఆశ్రమం తదితర చోట్ల గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యంగా నగరంలోని ప్రధాన బాబా మందిరాలు పోటెత్తిన భక్తులతో పరవళ్లు తొక్కాయి. శ్రీఓంసాయి శ్రీసాయి నామస్మరణతో మందిరాలు ప్రతిధ్వనించాయి. ఉదయం నుండి రాత్రి వరకు విశేష పూజోత్సవాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. తపోవనంలోని శ్రీశివశక్తి బాబా మందిరం, ఆదిమూర్తినగర్ వేమనాటెలీ ఫోన్ భవన్ ఎదురుగా, మూడవరోడ్డు, వేణుగోపాలనగర్, ఐదవరోడ్డు, హౌసింగుబోర్డు, కోవూరు నగర్, రామచంద్రానగర్, చెరువుకట్టలపై వెలసిన శ్రీషిరిడిసాయిబాబా మందిరాలలో బాబా దర్శనానికి బారులు తీరిన భక్తజనంతో వీధులు రద్దీగా మారిపోయాయి. పలు చోట్ల పల్లకీ సేవలు, గ్రామోత్సవాలు, బాబాకు చందన సేవలు నేత్రపర్వంగా సాగాయి. వేలాది మందికి అన్న ప్రసాద వితరణ జరిగింది. మారుతీనగర్ లోని రామాలయం ప్రాంగణంలో పెద్ద ఎత్తున షిరిడిసాయికి పల్లకీ ఉత్సవం, సాయి సత్యనారాయణ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. అంతకుమునుపు వేమన టెలిఫోన్ భవన్ ఎదురుగా ఉన్న శిరిడి సాయినాథ మందిరంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మలు స్వామిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

షిరిడి సాయిబాబా ను దర్శించుకున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే ను సన్మానిస్తున్న ఆలయ ట్రస్ట్ సభ్యులు

సదస్సులో పాల్గొన్న విద్యార్థులతో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ షారోన్

04ATP10 FF_04ATP10 FF.qxd 10-07-2025 PM 11:02 Page 1

త్వరలో తల్లికి వందనం రెండవ విడత

ఆర్థిక, ఆరోగ్య భద్రతతో కూడిన విద్యే కూటమి లక్ష్యం మంత్రి సవిత

మెగాపిటీఎం సభలో మాట్లాడుతున్న మంత్రి సవిత

విద్యార్థులు ,పేరెంట్స్ తో కలిసి భోజనం చేస్తున్న మంత్రి సవి త

పెనుకొండ జూలై10 ప్రభాతవార్త

ఆర్థిక, ఆరోగ్య భద్రతతో కూడిన నాణ్యమైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్ యమనిరాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన మెగా విద్యార్థులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు.విద్య అందరికీ అందుబాటులో ఉండేలా సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో విద్యా వ్యవస్థలో పెనుమార్పులు తీసుకొచ్చారన్నారు. త్వరలో రెండో విడత తల్లికి వందనం నిధులు విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపా రు. విద్యార్థులకు సన్న బియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నా మన్నారు. ఇంటర్ విద్యార్థులకు కూడా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేశామన్నారు. తల్లికి వందనం రెండవ విడతలో ఒకటో తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో చేరిన విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో తల్లికి వందనం నిధులు జమ చేయను న్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 35,94,774 విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్లను పంపిణీ చేశామని, ఆ కిట్లలో రూ. 2,500ల విలువ గల మూడు యూనిఫాం దుస్తులు, బూట్లు, బెల్ట్, పాఠ్య, నోటు పుస్తకాలు, డిక్షనరీ ఉన్నాయన్నారు. రికార్డు స్థాయిలో మెగా పీటీఎం 2.0 నిర్వహణ..రికార్డు స్థాయిలో 61 వేల ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో రెండు కోట్ల మందికి పైగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మెగా పీటీఎం 2.0 నిర్వహిస్తున్నా మన్నా రు. బడుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా మెగా పీటీఎం చేపట్టామన్నారు. విద్యార్థుల ప్రగతి, అభ్యాసన సామర్థ్యాల పెంపుపైనా సమావేశ ంలో చర్చిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు, గురువులు, మహిళలు, తోటివారి పట్ల ఎలా మెలగాలో కూడా విద్యార్థులకు అవగాహన కల్పిస్తామ న్నారు. ..పిల్లల ను డ్రగ్స్ కు దూరంగా ఉంచండివిద్య ఎంత ముఖ్యమో క్రమశిక్షణ అంతక ంటే ప్రధానమని మంత్రి సవిత స్పష్టంచేశారు. ప్రస్తుతం డ్రగ్స్ విచ్చలవిడిగా లభ్యమవుతోందని, పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తం గా ఉండాలని సూచించారు. రోజూ రెండు మూడు గంటల పాటు తల్లిదండ్రు లు తమ పిల్లలతో గడపాలన్నారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు పిల్లలను దూరం గా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పిస్తామన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్‌కు దూరంగా ఉండాలని, అవసరమైన మేరకు మాత్రమే టెక్నాలజీ వాడుకోవాలని మంత్రి సవిత తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో అత్యుత్తమ ఫలితాలుకార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో తీసుకుంటున్న చర్యలు కారణంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో సత్ఫలితాలిస్తున్నాయన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో క్వాలిఫైడ్ టీచర్లతో బోధన చేస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేనివి ధంగా ప్రభుత్వ పాఠశాలలు, ఎంజేపీ స్కూళ్లలో అడ్మిషన్లు పూర్త య్యాయనే బోర్డులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల విద్యార్థుల కంటే, గత మార్చిలో నిర్వహించిన టెన్త్, ఇంటర్‌లో కూడా ఎం జేపీ, కస్తూర్బా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటారన్నారు. ప్రభుత్వ మంది స్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పాఠశాల, హాస్టల్ విద్యార్థులు విద్యలో ఉన్నతంగా రాణించాలని మంత్రి సవిత సూచిం చారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి పేరుకు తీసుకురావా లన్నారు. విద్యార్థులకు గ్రీన్ పాస్ పోర్టులు విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పిస్తూ... ప్రతి విద్యార్థి చేత తమ తల్లి పేరు మీద మొక్క నాటిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. మెగా పీటీఎం 2.0 కార్యక్ర మంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టా మన్నారు. ఇందుకోసం విద్యార్థులు గ్రీన్ పాస్ పోర్టులు అందజ స్తున్నా మన్నారు. ప్రతి విద్యార్థి తాము నాటిన మొక్కను మూడేళ్ల పాటు సంరక్షిం చాల్సి ఉంటుందన్నారు. పెళ్లి రోజు, పుట్టిన రోజు... ఇలా ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా మొక్కలు నాటే అలవాటు అందరూ చేసుకోవాల న్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ జూని యర్ కళాశాల సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మెగా పీటీఎం నిర్వహణలో జిల్లాకు మొదటి స్థానం

హాజరైన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు - విద్యాశాఖ, సమగ్రశిక్ష అధికారులతో కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు - జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మెగా పీటీఎం విజయవంతం

విద్యార్థులతో కలిసి సహంపక్తి భోజనం చేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డా వి.వినోద్‌కుమార్

కంట్రోల్ రూం నుండి పర్యవేక్షణ చేస్తున్న డీఈవో ఎం.ప్రసాద్ బాబు, ఏపీసీ శైలజ

అనంతపురం న్యూటౌన్, జూలై 7 ప్రభాతవార్త

ఒక పండుగ వాతావరణంలో నిర్వహించిన మెగా పేరెంట్స్,టీచర్స్ మీటింగ్ (మెగా పీటీఎం) జిల్లా వ్యాప్తంగా విజ యవంతం అయ్యింది. ఆయా నియోజకవర్గాల్లో ప్రజా ప్రతిని ధులు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో విద్యాశాఖ, సమగ్రశిక్ష, డీవీఈవో, ఆర్ఐవో కార్యాల యాల అధికారులు, ఉద్యోగులతో కలిసి ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం నుండి పర్యవేక్షణ చేసి విజయవంతం చేశారు. దీంతో అనంతపురం జిల్లాకు రాష్ట్రంలోనే మొదటి స్థానం దక్కింది.

అనంతపురం జిల్లా వ్యాప్తంగా 4215 ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు, 96 జూనియర్ కళాశాలల్లో గురువారం ఉద యం నుండి మధ్యా హ్నం వరకు మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ 2.0ను పండుగ వాతావ రణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాలలు, జూనియర్ కళాశాల ల్లో 4,37,777 మంది విద్యార్థుల తల్లిదండ్రులు లక్షలాది మంది పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ డా వి.వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రతిక్షణం పర్యవేక్షణ చేస్తూ జయప్రదం చేయడానికి కలెక్టరే ట్‌లోని ఎన్ఐ సిలో కమాండ్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. సోమవారం నుండి గురు వారం సాయంత్రం వరకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్‌బాబు, ఏపీసీ శైలజ, ఆర్ఐవో, డీవీఈవో కార్యాలయాల అధికారులు తన సిబ్బ ందితో కలిసి కమాండ్ కంట్రోల్ రూం నుండి అనుక్షణం పర్యవేక్షణ చేశారు.

పాఠశాలల్లో సహంపక్తి భోజనం చేసిన ప్రజా ప్రతినిధులు ః

మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌కు అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోని పలు పాఠశాలల్లో ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు, ఎంపీ, ఇతర ప్రజా ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా చేశారు. అలాగే విద్యార్థులకు హోలీస్టిక్స్ ప్రోగ్రెస్ రిపోర్టులను అందజేశారు. ఏక్ పేడ్-మాకే నామ్ (అమ్మ పేరుతో ఒక మొక్క) కార్యక్రమం కింద మొక్కను నాటారు. ప్రతి ఒక్క విద్యార్థులకు ఒక గ్రీన్ పాస్ పోర్టు అందజే శారు. ఒక్కొక్కరు ఒకటి నుండి మూడు మొక్కలు దత్తత తీసుకున్నారు. తల్లిపాదాలకు వందనం చేసి మొక్కను నాటి, అది మాను అయ్యేవరకు కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని 30 సెకండ్ల వీడియో క్లిప్, మూడు ఫోటోలు అప్‌లోడ్ చేసేలా డాక్యుమెంట్ చేసి సంబందిత యాప్‌లో అప్‌లోడ్ చేశారు. అంతే కాకుండా ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రతి పాఠశాల, జూనియర్ కళాశాలలో మెడికల్ సిబ్బంది మందులతో ఉన్నారు. అనంతరం ప్రజా ప్రతినిధులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి సహంపక్తి భోజనం చేశారు. అందులో భాగంగా ఉరవకొండ గురుకుల పాఠశాలలో జరిగిన మెగా పీటీఎంలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డా వి.వినోద్‌కుమార్ హాజరైయ్యా రు.

రూ.2.75 కోట్లలో 20 శాతం మెగా పీటీఎం నిర్వహణకు ః

రాష్ట్ర సమగ్రశిక్ష డైరెక్టర్ శ్రీనివాసరావు పాఠశాలల మెయింటినెన్స్ గ్రాంట్‌లో సగం నిధులను విడుదల చేశారు. అందులో జిల్లాలోని 1747 ప్రభుత్వ పాఠశాలలకు రూ.2.75 కోట్ల నిధులను మంజూరు అయ్యింది. దీనిని ఆయా పాఠశాలలకు గత వారంలోనే మంజూరు చేశారు. అందులో 20 శాతం నిధులను మెగా పీటీఎం నిర్వహణకు ఖర్చు చేయడానికి ఉన్నతా ధికారులు అనుమతి ఇచ్చారు. ఆ 20 శాతం నిధులతో మెగా పీటీఎం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహి ంచడం వలన అనంతపురం జిల్లాకు రాష్ట్రంలో మొదటి స్థానం దక్కింది.

విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు ః డీఈవో ఎం.ప్రసాద్ బాబు ,ఏపీసీ శైలజ

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా వ్యాప్తంగా 4215 పాఠశాలలు, 96 జూనియర్ కళాశాల్లో నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్ విజయవం తం అయ్యింది. ఇందుకు రాష్ట్రంలోనే అనంతపురం జిల్లాకు మొదటి స్థానం దక్కింది. ఇందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఇతర శాఖల అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాలు అందుతున్న తీరు తెలుసుకునేందుకే ఇంటింటికి పర్యటన - ఎమ్మెల్యే అమిలినేని

సమస్యలను ప్రజల నుండి అడిగి తెలుసుకుంటున్న దృశ్యం.

ఎమ్మెల్యేను గజమాలతో సన్మానిస్తున్న నాయకులు.

శెట్టూరు. జులై. 10. ప్రభాతవార్త.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భ ంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరు గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వారికి ఏ సమస్యలు ఉన్నాయి, వారి ఇంట్లో తల్లికి వందనం వచ్చిందా లేదా, పింఛన్ వస్తుంటే ఎంత వస్తోంది, ఇంకా ఎలాంటి సమ స్యలు ఉన్నాయి అంటూ తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగు దేశం చేపట్టామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. నేడు శెట్టూరు మండలం శెట్టూరు ఎస్సీ కాలనీలో సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఇప్పటి వరకు అందిం చిన సంక్షేమ పథకాలు, వారికి ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు ఇంటిం టికి తెలు గుదేశం పార్టీ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మండల పార్టీ నాయకులు, అన్ని శాఖల అధికారులతో కలసి పాల్గొ నగా మహిళలు, గ్రామ స్థులు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆంజ నేయ స్వామి ఆల యంలో ప్రత్యేక పూజలు చేసి మహర్షి వాల్మీకి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్, జిల్లా ప్రజల ఆరాధ్య దు విన్సెంట్ ఫెర్రర్ విగ్రహాలకు పూలమాల వేసి ముందుకు సాగారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడు తూ కాలనీలో సీసీ రోడ్లు లేని చోట త్వరలోనే సీసీ రోడ్లు వేయించి సమస్య లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.. ఒక్కో ఇంట్లో నలుగురు, ఐదుగురు చదువుతున్న కుటుంబాలకు కూడా తల్లికి వందనం వంద శాతం వచ్చిందని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ నెలలోనే రైతు లకు అన్నదాత సుఖీభవ పథ కం ద్వారా వారి ఖాతాల్లోకి నగ దు జమచేయడం జరుగుతుం దన్నారు.. సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా సమ స్యలు తెలుసుకునేందుకు ఇంటి ంటికి వెళుతుంటే ఎమ్మెల్యే, అధికారులతో కలసి తమ ఇంటి దగ్గరికే వచ్చి సమస్యలు తెలుసు కుంటుండడం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.. ప్రతి గ్రామం లోనూ పర్యటిస్తామని తెలిపారు. ప్రభుత్వ అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

భాధ్యతలు గుర్తెరిగి చదివిన విద్యార్థులకు తల్లితండ్రుల కష్టాలు తీర్చే శక్తి ఉంటుంది

తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ విప్ కాలవ

మాట్లాడుతున్న ఎంఎల్ఏ కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం జూలై 10ప్రభాతవార్త

భాధ్యతలు గుర్తెరిగి చదివిన విద్యార్తు లకు తల్లితండ్రుల కష్టాలు తీర్చే శక్తే ఉంటుందని రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు రాయదుర్గం పట్టణంలోని బాల గంగాధర తిలక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అత్యంత ప్రతిభావంతులని గుర్తు చేశారు. డీఎస్సీ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగం సంపాదించిన ఉపాధ్యాయుల వృత్తిలో కొలువు తీరడం అన్నది అంత తేలికైన విషయం కాదన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లల విద్యా భ్యాసం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. తమ పిల్లల ప్రోగ్రాస్ రిపోర్టులను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలన్నారు. ఏ సబ్జెక్టులో మంచి మార్కులతో రాణిస్తున్నారో గుర్తించాలన్నారు. ఆ బాధ్యత పూర్తి తల్లిదండ్రులదేనని గుర్తుచేశారు. తద్వారా తమ పిల్లలు భవిష్యత్తులో ఎందులో రాణించ గలుగుతారో తెలుసుకోవడం సులువవుతుందన్నారు. మీ పిల్లల ఆసక్తిని గుర్తించి ఏ రంగంలో రాణించగలరో ఆ రంగంపై వారిని ప్రోత్సహించాలని సూచించారు. కొందరు తల్లిదండ్రులు ఇంట్లో ఏ చిన్న కార్యక్రమం జరిగిన వెంటనే తమ పిల్లలను ఆరోజు స్కూలుకు పంపడం మానిపిస్తున్నారని ఆందోళన చెందారు. దానివల్ల విద్యా ర్థులు పాఠ్యాంశాలకు దూర మయ్యే పరిస్థితులు ఎదుర వుతాయన్నారు. పిల్లలకు సెలవు రోజుల్లోనే తల్లిద ండ్రులు తమ ఇంటి కార్యక్ర మాలను జరుపుకొనే విధంగా ముందు జాగ్రత్తలు పాటిం చాలన్నారు. తల్లిదండ్రులు సూర్యోదయం ముందే నిద్రలే వటం అల వాటు చేసుకోవటంతో పాటు తమ పిల్లలు అదే సమ యానికి నిద్రలేచే విధంగా చూడాలన్నారు. ఉదయాన్నే నిద్ర లేచే కుటుంబాలు సుఖ సంతోషాలతో ఉంటా యన్నా రు. పిల్లలను పొద్దున్నే నిద్ర లేపి చదివించడం ప్రతి కుటు ంబంలో జరగాలన్నారు. పిల్లలను కేవలం చదువులకే పరిమితం చేయాలని విజ్ఞప్తి చేశారు. బాధ్యతను గుర్తెరిగి రాణించే విద్యార్థులు భవిష్యత్తులో తల్లిదండ్రుల కష్టాలు తీర్చే శక్తివంతులుగా తయారవుతారని సూచించారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టపర్తి, కొత్తచెరువు పర్యటన దృశ్యమాలిక

బాగా చదివి మీ తల్లిదండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకురండి

- చదివే బాధ్యత మీది.. ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది - ఆడపిల్లల జోలికి వస్తే తిరగబడండి.. అండగా నేనుంటాను - రాప్తాడు నియోజకవర్గంలో జరిగిన మెగా పీటీఎంలో ఎమ్మెల్యే పరిటాల సునీత - ఆహ్లాదకర వాతావరణంలో సాగిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం - కొందరు గైర్హాజరు కావడంపై, పాఠశాలల్లో నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే సునీత ఆగ్రహం

విద్యార్థినీలకు ప్రోత్సాహకాలు అందజేస్తున్న దృశ్యం

విద్యార్థినీలతో కలిసి ఆటల పోటీల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

రామగిరి, జులై 10 ప్రభాతవార్త

ప్రైవేటు పాఠశాలల కంటే ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తున్నాం. వీటిని సద్వినియోగం చేసుకుని బాగా చదివి మీ తల్లిదండ్రులకు, మీ ఊరికి మంచి పేరు తీసుకురా వాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మెగా పీటీఎం 2.0 కార్యక్ర మాలు రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో జరిగాయి. కనగానపల్లి మండలకేం ద్రం లోని కేజీబీవీ పాఠశాల, రామగిరి మండల కేంద్రంలోని ఏ.పీ. మోడల్ పాఠశాల జూనియర్ కళాశాలలో జరిగిన పీటీఎం కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు. ఎమ్మె ల్యేకు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. ముందుగా పాఠశాలలో ఉన్న పరిస్థితులన్నీ పరిశీలించారు. ఆతర్వాత విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఎంత మంది పిల్లల తల్లిదండ్రులు వచ్చారన్నది ఆరా తీశారు. పిల్లలకు సంబంధించిన ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. అలాగే రామగిరి మోడల్ స్కూల్‌లో వాటర్ ప్లాంట్ లేదని చెప్పగా పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా 10రోజుల్లో ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే సీసీ రోడ్లు కూడా మంజూరు చేస్తామన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి ఆటల పోటీల్లో పాల్గొన్నారు. టగ్ ఆఫ్ వార్ లో ఎమ్మెల్యే సునీత తాడు లాగుతూ అందర్ని ఉత్సాహపరిచారు. పాఠశాల, కళాశాల టాపర్స్ కి 5వేల నుంచి 2వేల వరకు నగదు బహుమతి ప్రదానం చేశారు. ఆటల పోటీల్లో భాగంగా విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు మొక్కలతో పాటు గ్రీన్ పాస్ పోస్టులను కూడా అందజేశారు. కనగానపల్లి కేజీబీవీలో ఉన్న పరిస్థితులపై ఎమ్మెల్యే సునీత ఒకింత అసహనం వ్యక్తం చేశారు. పిల్లల్లో క్రమశిక్షణ తక్కువగా ఉందని.. ఉపాధ్యాయులు కూడా నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని చెప్పినా.. పట్టించుకోలేదన్నారు. ఇది వైసీపీ ప్రభుత్వం కాదని.. ఇక్కడున్నది ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నది గుర్తుంచుకోవాలన్నారు. విద్య కోసం ప్రభుత్వం ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉందని అదే సమయంలో నిర్లక్ష్యంగా ఉంటే సహించేది కూడా ఉండదన్నారు. మరోవైపు తల్లిదండ్రుల సమావేశం ఉందని ముందస్తుగానే సమాచారం ఇచ్చినా కొందరు హాజరు కాకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. మీ పిల్లల భవిష్యత్ కోసం ఏడాదిలో ఒక్క రోజు కేటాయించలేరా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. పిల్లలు ఎలా చదువుతున్నారు, వారి నడవడిక ఎలా ఉంది, వారు ఎందులో రాణిస్తున్నారు ఇలాంటి విషయాలు తెలుసుకునేందుకు మెగా పేరెంట్స్ మీట్ పెట్టారన్నారు. ఇక్కడ ఎవైనా లోపాలు ఉంటే తెలుసుకోవచ్చని.. మీ పిల్లలను కూడా మార్చే అవకాశం ఉంటుందన్నారు. తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ 13వేల చొప్పున సాయం అందించారన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా కానుక కిట్లు కూడా అందజేశామన్నారు. అదే గత ప్రభుత్వంలో అన్నింటిపై జగన్ ఫోటో పెట్టుకుని రాజకీయం చేశారన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలన్న లక్ష్యంతోనే మంత్రి నారా లోకేష్ పని చేస్తున్నాం న్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని డొక్కా సీతమ్మ పేరుతో సన్న బియ్యంతోనే భోజనం అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు విద్యార్థులు కూడా శ్రద్ధగా చదువుకోవాలన్నారు. మీ ధ్యాస చదువు, ఆటల మీద తప్ప మరే ఇతర వాటిపై ఉండకూడదన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలని.. మీతో ఎవరైనా తప్పుగా ప్రవర్తిస్తే పాదరక్షలతోనే సమాధానం చెప్పాలని.. మీకు అండగా నేనుంటానన్నారు. రామగిరి మండలంలో ఇలాంటి ఒక సంఘటన జరిగితే వైసీపీ నాయకులు ఆ కుటుంబం గురించి గుచ్చి గుచ్చి చెబుతూ హింసించారన్నారు. అందుకే ఇలాంటి వాటికి అవకాశం ఇవ్వకుండా ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా వారి మీద నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. కష్టపడి చదవడం మీ బాధ్యత అయితే.. మీరు చదివిన చదువులకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత మాది అన్నారు. ఇందులో భాగంగానే రాప్తాడు ప్రాంతంలో రేమాండ్ పరిశ్రమ తీసుకొచ్చామని.. మండలానికి ఒకటి ఇలాంటివి తీసుకొస్తామ న్నారు. విద్యార్థులకు ఏ చిన్న ఇబ్బంది లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

ప్రతి విద్యార్థి తల్లి పేరుతో ఒక మొక్క నాటి వాటిని పెంచాలి

మెగా పేరెంట్స్, టీచర్ మీటింగ్ తో విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు

శెట్టూరు. జులై. 10. ప్రభాతవార్త.

గత ఐదేళ్లలో పాఠశాలల్లో నాడు నేడు పేరుతో కనీస వసతులు కూడా కల్పించకుండా నిర్వీర్యం చేశారని, నేడు ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పఠ శాలలకు దీటుగా అన్ని సౌకర్యాలతో నాణ్యమైన విద్యతో పాటు సన్న బి య్యంతో మంచి భోజనం అందిస్తున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పాఠశాలలో జరుగుతున్న మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో భాగంగా శెట్టూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పీటీఎమ్ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, జిల్లా ఫారెస్ట్ అధికారి విగ్నేష్ లు పాల్గొనగ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలి కారు.అక్కడే మొక్కలు నాటటం జరిగింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి యొక్క ఉన్నతి కోసం మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారని, ప్రతి విద్యార్థి ఎలా చదువుతున్నాడు, ప్రవర్తన ఎలా ఉంది అని తెలుసుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటు ందన్నా రు.. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎంతో మంది ఉన్నత స్థాయికి ఎదిగారని, భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా సీట్లు లేవని చెప్పే రోజులు వస్తాయని అందుకు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదిశగా చర్యలు తీసుకుంటున్నారని త